కర్నూలు | నంద్యాల వార్త

13 జూన్ 2025 | శుక్రవారం | పేజీలు 4

కూటమి ప్రభుత్వం సంవత్సరం పాలనపై సంబరాలు

: జిల్లా టిడిపి అధ్యక్షులు పీతిక్కా రెడ్డి
కర్నూల్ హాస్పిటల్ జూన్ 12
ప్రభాతవార్త

2024 జూన్ 12న రాష్ట్రంలో దుష్ట వైసిపి జగన్ రెడ్డి పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడి టిడిపి జనసేన బిజెపి కూటమికి పట్టం కట్టి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని అందలమెక్కించి నేటికీ సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తర్వాత భారీ కేకును కట్ చేసి ప్రజలకు పార్టీ నాయకులకు స్వీట్స్ పంచారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుపోగు ప్రభాకర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు సంజీవ కుమార్ కెవి సుబ్బారెడ్డి నాగరాజు యాదవ్ కే జగదీష్ మల్లికార్జున రెడ్డి అబ్బాస్ పుల్లయ్య హరినాథ్ చౌదరి పద్మలతారెడ్డి మొదలగువారు సంవత్సర పాలనపై వారి సందేశాలను తెలియజేశారు. ఎన్నికల ముందు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సందర్భంగా కొన్ని హామీలు ఇవ్వడం జరిగిందని వాటిలో ఇప్పటికే కొన్ని ఆచరణలోకి అమలు చేశారని ఈరోజు తల్లికి వందనం కింద చదువుకునే ప్రతి విద్యార్థి తల్లి బ్యాంకు ఖాతాలో రూ.. 15000 వేలు జమ చేయడం జరుగుతుందని.. త్వరలో రైతులకు అన్నదాత కింద ఆర్థిక తోడ్పాటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము వంటి వాటిని కూడా అమలు చేయనున్నారని వారు వివరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు గోపీనాథ్ దాశెట్టి శ్రీను నంది మధు పెరపోగురాజ్ రాజశేఖర్ లక్ష్మీదేవి రామాంజనేయులు మొదలగు వారితోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లికి వందనంలో రూ.2వేలు కట్..!

- రూ.13వేలు ఇవ్వడానికి కారణాలు ఇవే

నంద్యాల, జూన్ 12, ప్రభాతవార్త

ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా తల్లికి వందనం పథకం క్రింద రూ.15వేలు ఇస్తామని ప్రకటించింది. అయితే ఇందులో రూ.13వేలు మాత్రమే ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రూ.2వేలు పాఠశాలల నిర్వహణ, అభివృద్ధికి కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. గత వైకాపా హయాంలోను అమ్మఒడి క్రింద రూ.15వేలు అందజేసి అందులో రూ.1000 పాఠశాల నిర్వహణ, రూ.1000 మరుగుదొడ్ల నిర్వహణకు కేటాయించారు. తల్లికి వందనం పథకం ఎవరికి వర్తిస్తుంది, ఎవరికి వర్తించదో ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. పట్టణప్రాంతాల్లో రూ.12వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.10వేల లోపు ఆదాయం ఉన్న వారు అర్హులు, కుటుంబసభ్యుల్లో ఎవరో ఒకరిపేరున రేషన్ కార్డు ఉండాలి. మాగాణి అయితే మూడెకరాల లోపు, మెట్టఅయితే పదిఎకరాలలోపు, రెండు కలిపి పది ఎకరాలలోపు ఉన్నవారు అర్హులు, నాలుగుచక్రాల వాహనం ఉండరాదు. ట్రాక్టర్, ట్యాక్సీ, ఆటోకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. నెలకు విద్యుత్‌వాడకం 300యూనిట్లకు మించరాదు. పట్టణాలు, నగరాల్లో వెయ్యి చదరపు అడుగులకు ఆస్తి మించరాదు. పెన్షన్ పొందుకున్న పదవీవిరమణ ఉద్యోగులు అనర్హులు. పట్టణ ప్రాంతాల్లో రూ.12వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.10వేల లోపు ఆదాయం ఉన్న పారిశుద్ధ్యకార్మికులకు మినహాయింపు ఇచ్చారు. ఆదాయంపన్ను చెల్లించేవారికి ఈ పథకం వర్తించదు.

కొండలలో నెలకొన్న.. కోనేటి రాయుడు..!

- కోసిగి తిమ్మప్ప కొండపై ప్రజల సందడి..

కోసిగి, జూన్ 12, ప్రభాతవార్త :

"కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు"..అనే అన్నమయ్య సంకీర్తనను తలపిస్తూ కోసిగిలో ఎంతో ఎత్తైన తిమ్మప్ప కొండపైకి ఎక్కి కోసిగి ప్రజలు గురువారం సందడి చేసారు. గ్రామంలో మధ్యలో తలమానికంగా నిలిచిన ఈ కొండలో కోసిగి ప్రజలకు అత్యంత భక్తిదైవమైన ఆంజనేయ స్వామిని దర్శించుకునేందుకు సుమారు 500 మీటర్ల ఎత్తులో ఉన్న కొండపైకి ప్రజలు తండోప తండాలు వెళ్లారు. ఏరువాక పౌర్ణమి రెండో రోజైన కరి పండుగను పురస్కరించుకుని ఈ కొండపైకి కుటుంబ సభ్యులతో సహా అందరు ఎక్కేందుకు ప్రయత్నిస్తారు. ఉదయం నుంచే కొండపై వెలసిన తిమ్మప్ప(ఆంజినేయ) స్వామి ఆలయంలో వేలాది మంది భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు..కోసిగి రేణుక యల్లమాంబ ఆలయ ప్రాంగణం నుండి సందడిగా గ్రామ ప్రజలు ఉత్సాహాన్ని నిర్వహిస్తారు.. ముఖ్యంగా యువతీ యువకులు ఎంతో ఉల్లాసంతో ఈ కొండను ఎక్కడంతో పాటు పందేరంలు కూడా వేసుకుని కొండను ఎక్కి దిగుతుంటారు. ఈ సందర్భంగా కొండపై విద్యుత్ సదుపాయం కల్పించి భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా పెద్దలు సదుపాయాలు ఏర్పాటు చేసారు. అనంతరం కొండను దిగి గ్రామంలోని దేవతలను సందర్శించి ఎద్దుల పోటీలను నిర్వహిస్తారు. యువకులు పెద్ద పెద్ద రాళ్ల గుండ్లను ఎత్తేందుకు పోటీ పడ్డారు. ఈ కొండను ఎక్కి దిగిన వారు తిరుపతి కొండను సులభంగా ఎక్కగలరని భక్తులు విశ్వాసం..అలాగే ఎత్తైన ప్రదేశం అయిన ప్పటికి అక్కడికి వచ్చే వారికి వ్యాపారస్తులు తను బండారాలను తీసు కెళ్లి అందుబాటులో ఉంచు తారు.. సాయంత్రం వరకు ఉల్లాసంగా, ఉత్సా హంగా కొండపైనే ఉంటూ వేదు కలు చేసుకుని కిందికి దిగుతారు..

పొంగి పొర్లుతున్న మల్లెల వంక వాగు

గోనెగండ్ల,జూన్,,ప్రభాతవార్త :

మండల పరిదిలోని గంజహళ్లి, బైలుప్పల, అగ్రహారం గ్రామాల దగ్గర ఉన్న మల్లెల వంక వాగు గురువారం తెల్లవారుజామున కురుసిన వర్షంకు మల్లెల వంక వాగు పొంగి పొర్లుతుంది.దీంతో ఉదయం నుంచి మధ్యహ్నం వరకు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.హంద్రీ పరివాహక ప్రాంతాలైన అలూరు,ఆదోని,ఆస్పరి,తదితర ప్రాంతాల్లో వర్షం ఎక్కువ గా కురియడంతో అగ్రహారం హంద్రీకి,గంజహళ్లి మల్లెల వంకకు పెద్దఎత్తున వరద నీరు చేరింది. మల్లెల వంక వాగు ఒక్కసారిగా పొంగి పొర్లింది.దీంతో గంజహళ్ళి నుంచి బైలుప్పల,తెర్నెకల్,అగ్రహారం గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయి.మల్లెలవంక వాగు ద్వార చేరిన నీరు గాజులదిన్నె ప్రాజెక్టుకు చేరాయి.

604 మొబైల్ ఫోన్ లు రికవరీ..!

: కర్నూలు జిల్లా ఏఎస్పీ హుస్సేన్ పీరా ..
: జిల్లా పోలీసు కార్యాలయంలో మొబైల్ రికవరీ మేళా "

కర్నూలు, జూన్ 12, ప్రభాతవార్త :

కర్నూలు సైబర్ ల్యాబ్ పోలీసులు రికవరీ చేసిన 604 మొబైల్ ఫోన్లను కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా బాధితులకు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ని మినీ కాన్ఫరెన్స్ హాల్లో "మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్లు ను బాధిత ప్రజలకు అందజేశారు. ఈ సంధర్భంగా అడిషనల్ ఎస్పీ మీడియాతో మాట్లాడారు. కర్నూలు పోలీసులు రెండవ విడతలో 604 (విలువ రూ. 1 కోటి 30 లక్షలు) మొబైల్ ఫోన్లను రికవరీ చేశారన్నారు. ప్రజలు మొబైల్స్ పొగోట్టుకోకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. పోలీసులు సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. తెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతాల ఓటిపిలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవ్వరికి ఇవ్వకూడదని, సైబర్ నేరాల పడకుండా ఉండాలన్నారు. ఢిల్లీ, హైదరాబాద్, బెంగుళూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి రికవరీ చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్క పోలీసును, ప్రత్యేకంగా సైబర్ ల్యాబ్ పోలీసులను అభినందిస్తున్నామన్నారు. ఎవరైనా మొబైల్ పోగోట్టుకుంటే వెంటనే కర్నూలు పోలీసు వెబ్ సైట్ కు వెళ్ళి పొగోట్టుకున్న మొబైల్ వివరాలు తెలియజేస్తే సెల్ పోన్ రికవరీ చేసేందుకు కర్నూలు పోలీసులు కృషి చేస్తారన్నారు. ఈ పోలీసు సేవ కు ఎలాంటి రుసుము ఉండదు, ఉచితం అని , మొబైల్ పోయిన తర్వాత బాధపడడం కంటే ఆ మొబైల్ ఫోన్ పోగోట్టుకోకుండా జాగ్రత్తలు పాటించడం మంచిదని అడిషనల్ అడ్మిన్ హుస్సేన్ పీరా తెలిపారు. సెల్ ఫోన్ పొగోట్టుకున్న బాధితులకు మొబైల్స్ రికవరీ చేసి ఇచ్చినందుకు జిల్లా ఎస్పీ గారికి, అడిషనల్ ఎస్పీకి, సైబర్ ల్యాబ్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కర్నూలు సబ్ డివిజన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ శేఖర్ బాబు ఒక్కరోజే 54 మొబైల్ ఫోన్లు రికవరీ చేసినందుకు అడిషనల్ ఎస్పీ ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూల్ ఇంచార్జి డిఎస్పి శ్రీనివాసాచారి, సిఐలు అబ్దుల్ గౌస్, నాగరాజారావు, రామయ్యనాయుడు, సైబర్ ల్యాబ్ సిఐ వేణుగోపాల్, సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం పాల్గొన్నారు.

పదివేలమందితో యోగ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ రాజకుమారిగణియా

నంద్యాల, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి

యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 16న నంద్యాల ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో పదివేల మందితో యోగ కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆర్‌డిఓ, డిఎం అండ్ హెచ్ఓ, డిఎస్‌డిఓ, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టరు పలు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 16న పెద్ద ఎత్తున జరిగే యోగా కార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులందరు భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ సూచించారు. గ్రామసచివాలయ సిబ్బంది నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు అందరు భాగస్వామ్యులై యోగా అభ్యాసాలు అవలంభించాలనా ్నరు. యోగ నిర్వహణ నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని ఉదయం 10.30గంటలకు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మార్పును ప్రజలు గమనించి ప్రజాసమస్యల పరిస్కారవేదిక కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ కోరారు.

నంద్యాల సమావేశం తనలో ఎంతో ఉత్సాహాన్ని నింపింది : పిసిసి చీప్ వైఎస్.షర్మిలారెడ్డి

నంద్యాల, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి

నంద్యాలలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్‌పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కార్యకర్తల ఉత్సాహం తనలో నూతనోత్సాహాన్ని నింపిందని పిసిసి చీప్ వైఎస్.షర్మిలారెడ్డి అన్నారు. గురువారం నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు ఎఐసిసి సభ్యులు జెంగిటిలక్ష్మీనరసింహయాదవ్ అధ్యక్షతన మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా సూరజ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి కార్యదర్శి, రాయలసీమ ఇంచార్జి గణేష్‌యాదవ్, ఎపిసిసి ప్రధాన కార్యదర్శి ముసానిశ్రీనివాసరెడ్డి, నంద్యాల జిల్లా ఇంచార్జి ఆలీఖాన్, రాష్ట్రకిసాన్‌సెల్ అధ్యక్షులు కామన్ ప్రభాకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిలారెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా నుంచే పార్టీ బలోపేతం అవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. నాయకులు అనే వారు ప్రజల హృదయాల్లో నిలిచిపోవాలని సూచించారు. ప్రజాసమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తేనే గుర్తింపు దక్కుతుందన్నారు. పార్టీలోని నియోజకవర్గ కో ఆర్డినేటర్లు ప్రజలతో మమేకమై వారి బాధ్యతలను నెరవేర్చాలని సూచించారు. వారంలో కనీసం రెండు కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ ప్రత్యామ్నాయని గట్టిగా చెప్పాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ మాత్రమే ప్రజలపక్షన నిలుస్తుందనిప్రజల్లో నమ్మకం కలిగిస్తూ గ్రామణ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సామాజికమాధ్యమాలు వేదికగా ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలన్నారు. 2019తో పోలీస్టే రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ప్రత్యామ్నాయ స్థాయికి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైకాపా కు వెళ్లిందని, తిరిగి ఓటు బ్యాంకును వెనక్కు తెచ్చుకోవాలని సూచించారు. రాష్ట్రంలో అన్ని పార్టీలు బిజెపి పక్షన ఉన్నాయని, ఒకరిది అక్రమసొత్తు, మరొకరిది సక్రమసొత్తు అని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ప్రతిపక్ష పాత్రను పోషిస్తుందన్నారు. బిజెపిని ఎదిరించే దమ్ము కాంగ్రెస్‌పార్టీకే ఉందన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడితే రాబోయే రోజుల్లో భవిష్యత్తు కాంగ్రెస్‌పార్టీదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్‌ఉస్మాన్‌బాష, ఉన్నిగొర్లజనార్దన్, ఉపాధ్యక్షులు అడ్మిన్ కదిరికోటరవికిరణ్, స్టేట్ బిసిసెల్ కాటనేనిరమణ,ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, గార్లపాటిమద్దులేటిస్వామి, గూటంపుల్లయ్యయాదవ్, బరగొడ్లహుసేన్‌బాష, షేక్ ఇసా మ్లయిల్, చాకలిపుల్లయ్య, షేక్‌రజాక్‌వలి, తేనెనాగరాజు. జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆర్గనైజింగ్ పద్దెరాజశేఖర్, ప్రధాన కార్యదర్శి సుంకన్నగౌడ్, అసంఘటిత జిల్లా అధ్యక్షులు పఠాన్ అబీబ్‌ఖాన్, జిల్లా కార్యదర్శి శివరాముడు, జిలా ్ల కార్యదర్శి సికె ఖంనాగరాజు, సోషల్‌మీడియా జిల్లా అధ్యక్షులు సంజీవకుమార్, చాకలిమధు, సోషల్‌మీడియా నంద్యాల పట్టణ అధ్యక్షులు చింతలయ్య, ప్రసాద్, అబ్దుల్‌సలాం, జిల్లా ఉపాధ్యక్షులు, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- నంద్యాల మార్కెట్‌యార్డు చైర్మన్‌గా గుంటుపల్లిహరిబాబు ప్రమాణస్వీకారోత్సవంలో మంత్రి ఫరూక్ వెల్లడి

నంద్యాల, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి



రాష్ట్రలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందిన రాష్ట్ర న్యాయశాఖమున్సిమైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ అన్నారు. నంద్యాల మార్కెట్ యార్డు నందు గురువారం నిర్వహించిన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవంలో ముఖ్యఅతిథిగా మంత్రి ఎన్ఎండి.ఫరూక్ హాజరయ్యారు. మంత్రి సమక్షంలో చైర మ్గన్‌గా గుంటుపల్లిహరిబాబు, వైస్‌చైర్మన్‌గా రంగప్రసాద్, డైరెక్టర్లుగా స్వామినాయక్, అజ్మీర్, నూర్‌బాష, నాగకుమార్, ప్రమీల, విజయగౌరీ, అనసూయ, నాగలక్ష్మి, లీలావతి, నాగమ్మ, మదార్‌సాహెబ్, పబ్బతిరవికుమార్, సుమలతలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడుతూ గుంటుపల్లిహరిబాబు కుటుంబం తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుంచి పార్టీలో కొనసాగుతూ పార్టీఅభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. పదవిదక్కడంతో ఆయన కష్టానికి తగిన ఫలితం, గుర్తింపు లభించిందన్నారు. తెలుగురైతురాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రైతాంగం సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేశారన్నారు. రైతుకుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో రైతుల సమస్యలను పార్టీ అధిష్టానం, ముఖ్యనాయకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేసి అందరి మన్ననలు పొందారన్నారు. మార్కెట్‌యార్డు చైర్మన్‌గా మరింత బాధ్యతగా పనిచేసి ఈ ప్రాంతరైతులకు హరిబాబు తోడుగా ఉంటారని ఫరూక్ విశ్వాసం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయు మంత్రి నారాలోకేష్ ఆదేశాలమేరకు నంద్యాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నామన్నారు. గత వైకాపా పాలనలో ఐదేళ్లలో చోటు చేసుకోని అభివృద్ధి ఏడాదికాలంలో జరిగిందన్నారు. నంద్యాలలో రోడ్లు, కాలువల నిర్మాణం, మంచినీటి ట్యాంకులు ఏర్పాటుచేశామన్నారు. నంద్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. సభకు హాజరైన ప్రతినిధుల ద్వారా అందిన వినతులను పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి ఎన్ఎండి.ఫరూక్, మాజీ ఎంఎల్‌ఏ భూమాబ్రహ్మానందరెడ్డి, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎవి.సుబ్బారెడ్డి, మార్కెఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రారావు, ఎవిగర్ ప్రసాద్, దూదేకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.బాబన్, నంద్యాల టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్, టిడిపి రాష్ట్రయువనాయకులు ఎన్ఎండి.ఫయాజ్, జనసేన నంద్యాల నియోజకవర్గసమన్వయకర్త పిడతలసుధాకర్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా తీర్పుతో.. ఏడది పాలన పూర్తి

ఆదోని జూన్ 20 ప్రభాతవార్త :

ప్రజాతీర్పుతో కూటమి ప్రభుత్వం పాలన నేటికీ ఏడాది పూర్తయిన సందర్భంగా ఈరోజు ఆదోని నియోజవర్గంలో ఆదోని నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో ఈరోజుకి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులతో కలిసి ఉమాపతి నాయుడు ఆఫీసులో కేక్ కట్ చేసి, ప్రజలకు స్వీట్లు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపీలో కూటమి ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తి అయ్యిందని. నేడు పోరంకిలో కూటమి ఏడాది పాలన వేడుకలు జరుపుకోవడం జరిగింది .సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో కార్యక్రమం చేపడుతున్నారు. ఇక రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేబడతారు. ఎలక్షన్స్ ముందర చెప్పిన మాట ప్రకారమే కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ముందరికి వెళుతుందని చెప్పారు. పేదలకు పింఛన్లు పెంచడమే గాని, అన్నా క్యాంటీన్ ను ప్రారంభించడమే గాని, దీపం పథకం కింద ప్రజల అకౌంట్లో డబ్బులు వేయడమే గాని, తల్లి వందనం కింద చదువుకునే ప్రతి విద్యార్థికి 15000 అందించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రామస్వామి, అరెకల్ రామకృష్ణ, సక్కుల సాలె మారుతీ రావు, నీలకంఠప్ప, మల్లికార్జున, వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ వెంకటేష్, అల్తాఫ్, అయ్యన్న, అమర్ ప్రకాష్, సుబ్బు, ఈరన్న, అన్వర్ భాష, శాదిక బేగం, శ్రీదేవి తదితరులు పాల్గొనడం జరిగింది ,

మహిమాన్వితుడు.. గంజహళ్ళి బడేసాహెబ్

గోనెగండ్ల,జూన్, 12,ప్రభాతవార్త

కులమతాలకు అతీతంగా..భక్తుల గుండెల్లో మహిమాన్వితుడుగా విరాజిలుతున్న గంజహళ్ళి బడేసాహెబ్‌స్వామి వారికి ప్రతి అమవాస్య రోజున ,ప్రతి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.అమవాస్య ,గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఫాతేహలు నిర్వహించుకోని రాత్రి నిద్రా చేస్తే మంచిదని భక్తులు నమ్ముతారు. మహత్మ బడేసాహెబ్‌స్వామి చిన్న వయస్సు నుంచే నమ్మశక్యం కాని మహిమలు చూపించేవారని భక్తులు పెర్కొంటారు.బడేసాహెబ్‌స్వామి తాను ఉన్నచోటి ను ంచే ప్రముఖ పుణ్యక్షేత్రలను భక్తులకు చూపించే వారని ,ఎన్నో మహిమలు చుపించి భక్తులను మైమరిపిచేవారని దర్గా పీఠధిపతులు గ్రామా పెద్దలు తెలిపారు.ఇక్కడకి వచ్చే వేలది భక్తులకు ప్రతి గురువారం ఉచితంగా అన్నదానం కార్యక్రమం చెపడుతారు. అలాగే ప్రతి అమవాస్య రోజున భక్తులకు ఉచిత అన్నదానం చేస్తున్నాట్లు దర్గా నిర్వహకులు తెలిపారు.

ఏడాది కూటమి పాలనపై తేదేపా సంబరాలు

శ్రీశైలంప్రాజెక్టు, జూన్12, ప్రభాతవార్త:
ఏపిలో ఏడాదిపాటు కూటమి ప్రభుత్వం పాలన కావస్తుండడంతో నంద్యాలజిల్లా శ్రీశైలం నియేజకవర్గం,శ్రీశైలం మండలంలో తేదేపా తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు.ఈ నేపధ్యాంలోనే మండల ఆధ్యక్షులు శ్రీనివాసరెడ్డి,ప్రదానకార్యదర్శి నాగేళ్ల సురేష్ ఆద్వర్యంలో గురువారంనాడు తేదేపా నాయకులు,కార్యకర్తలు,అబిమానులు పెద్ద సంఖ్యాలో స్థానిక బస్టాండు వద్దకు చేరుకోని ద్విచక్ర వాహనాలపై కాలనీలో ర్యాలిని నిర్వహించారు.ఈ ర్యాలిలో వెష్ట్రన్ కాలనీలోగల ఎన్.టి.ఆర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళలు అర్పించారు.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ ఏపి ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు నాయకత్వంలో ఏడాది పాలన ముగిసి తొలి అడుగు పడిందని అన్నారు.అబివృద్ది,సంక్షేమం రెండు సమబావంలో తీసుకుంటూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హమీలను నేరవేరుస్తు ప్రజారంజకంగా ముందుకు సాగుతుండడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్య్ బుడ్డారాజశేఖర్‌రెడ్డి సారద్యంలో నియేజకవర్గం అబివృద్ది పధంలో ముందుకు సాగుతుందని పేర్కన్నారు.ప్రజల సమస్యలపై నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు అవసరమైన అనేక అబివృద్ది కార్య క్రమాలకు శ్రీకారం చుట్టుతుండడం జరుగుతుందని చెప్పారు. ఇచ్చిన ప్రతి హమీని నేరవేర్చడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్య క్రమంలో తేదేపా నాయకులు అడుసుమల్లి సుబ్బారావు,గాధం మల్లేష్, ఉమామహేశ్వరరావు, జంకె రామసుబ్బా రెడ్డి, సుభానీ,రూపర్స్, మహిళనాయకురాలు మరియమ్మ పాల్గోన్నారు.

ఘనంగా సుపరిపాలన స్వర్ణాంధ్ర కార్యక్రమం

కొలిమిగుండ్ల, జూన్ 12, ప్రభాతవార్తః

కొలిమిగుండ్ల కేంద్రంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ అదిష్టానం అదేశాల మేరకు మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి సూచనల మేరకు మండల అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి, నంద్యాల రామేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో సుపరిపాలన స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర ్భంగా మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 2024లో జరిగిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలచేత ఎన్నుకోబడిన కూటమి ప్రభుత్వం సంవత ్సరకాలం పూర్తిచేసుకున్న సందర ్భంగా టిడిపి కార్యాలయంలో కేక్ కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంవి శివరామిరెడ్డి, అంబటి జయలక్ష్మిరెడ్డి, ఎంవి రవణమ్మ, చంద్రశేఖర్, జి నారాయణరెడ్డి, చల్లా పుల్లయ్య, నరసింహారెడ్డి, పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నొస్సం బుగ్గ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో బండలాగుడు పోటీలు

సంజామల, జూన్ 12, ప్రభాతవార్తః

సంజామల మండల పరిధిలోని నొస్సం గ్రామంలో బుగ్గ వెంకటేశ్వరసా ్వమి బ్రహ్మోత్స ్వాల్లో భాగంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు గురువారం హోరా హోరిగా సాగాయి. రెండు ఎడ్ల విభాగానికి చెందిన 18 జతల వృషబాలు పాల్గొన్నాయి. నంద్యాల జిల్లా రోళ ్లపాడుకుచెందిన డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి వృషభాలు 4,239 అడుగులు లాగి ప్రధమబహుమతి రూ.30 వేలు దక్కించుకున్నాయి. రెండవస్థానం ప్రకాశం జిల్లా బత్తినపల్లెకు చెందిన శ్రీనివాస వృషభాలు 3,780 అడుగులు లాగి రూ.25 వేల బహుమతి పొందాయి. మూడవ బహుమతి ప్రకాశం జిల్లా ముళ్లపాడు గ్రామానికి తనిష్‌కుమార్ వృషభాలు 3,750 అడుగులు లాగి రూ.20 వేలు గెలుచుకున్నాయి. నొస్సంకు చెందిన హరినాథ్‌రెడ్డికి చెందిన జత రూ.3547 అడుగులు లాగి రూ.15 వేలు దక్కించుకున్నాయి. కడప జిల్లా పాలూడు గ్రామానికి చెందిన హేమలత రెడ్డి జత 3421 అడుగులు లాగి 5వ బహుమతి దక్కించుకున్నాయి. నిర్వాహకులు గాధంశెట్టి వెంకటసుబ్బయ్య వెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు.

బాలికల ఉన్నత పాఠశాలలో పుస్తకాల పంపిణి

: విద్యార్థులకు యూనిఫామ్, స్కూలు బ్యాగులు పుస్తకాలు అందజేత
: టిడిపి క్లస్టర్ ఇంచార్జీ రాంమూర్తి, హెచ్ఎం ఉమారాణి

ఆత్మకూరు,జూన్12,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ తరహాలో విద్యను అందించేందుకు పాఠశాలలు తెరిచిన వెంటనే విద్యార్థులకు బ్యాగులు, యూనిఫామ్, బ్రై, బెల్టుతో పాటు అన్ని తరగతుల పాఠ్యపుస్తకాలను అందించడం హర్శించదగ విషయమని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యాకమిటి చైర్మన్ ఖాజావలి, టిడిపి యూనిట్ ఇంచార్జీ రాంమూర్తి, రైతు సంఘం అధ్యక్షులు టపాల్ అస్రప్‌అలి, ఆటో మహెబుబ్‌బాషా, శాలిపైల్వాన్‌లు తెలిపారు. బుదవారం పట్టణంలోని జిల్లా బాలికల పాఠశాలలో మొదటిరోజు విద్యార్థులకు పుస్తకాలు కిట్టు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమారాణి మాట్లాడుతూ 2025 - 26 విద్యా సంవత్సరానికి బాలికలకు ముందస్తుగానే ప్రభుత్వం అన్ని పాఠ్యపుస్తకాలను అందించడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించి కార్పోరేట్ తరహాలో ప్రభుత్వం పాఠశాలల చదివే విద్యార్థులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. మధ్యాహ్న బోజన పథకంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సన్నబియ్యం అందించడం హర్శించదగ విషయమన్నారు. విద్యా దశలోనే మొదటిరోజు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడం హర్శించదగ విషయమని కొనియడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటి శంకర్, ఉపాధ్యాయురాలు సునితాదేవి, లక్ష్మిదేవి, శ్రీకళ, పద్మాజ, విజయలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు తపాల్ రియాక్‌తలి, వాకిటి శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ నాగేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధికి విరాళం

బనగానపల్లె, జూన్ 12, ప్రభాతవార్తః

మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి దేవస్థానం ఆలయానికి గురువారం బెంగుళూరు వాస్తవ్యులు ఎం శ్రీనివాస్ ఆయన సతీమణి పార్వతి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.25 వేలు విరాళం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డిసమక్షంలో ఆలయ అర్చక పండితులకు అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

సంక్షేమ పథకాలను ప్రజల దరికి చేర్చిన ఘనత చంద్రబాబుదే

- టీడీపీ నాయకులు - బిలకలగూడూరులో టీడీపీ శ్రేణుల సంబరాలు

గడివేములు, జూన్12, ప్రభాతవార్త:

సంక్షేమ పథకాలను ప్రజల దరికి చేర్చిన ఘనత సీఎం చంద్రబాబుదేనని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని బిలకలగూడూరు గ్రామంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటై యేడాది పాలన కావడంతో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ మేరకు గురువారం బిలకలగడూరు గ్రామ మాజీ సర్పంచ్ ఎస్.ఎ.రఫీక్, యువ నాయకులు ఖాళీద్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతోందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను సకాలంలో అందించేలా కృషి చేస్తోందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బషీద్, షేక్ అజాం, ప్రసాద్‌రెడ్డి, పుల్లారెడ్డి, పాపోడు (హమాలీ లీడర్), నారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉంటా

- నూతన వ్యవసాయాధికారిణి ఉషారాణి

దేవనకొండ, జూన్12, ప్రభాతవార్త: రైతులకు అందుబాటులో ఉండి వ్యవసాయ సలహాలు, సూచనలు అందిస్తామని నూతన మండల వ్యవసాయ అధికారిణి ఉషారాణి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆమె దేవనకొండ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను కర్నూలు జిల్లా వ్యవసాయ కార్యాలయం నుంచి బదిలీపై దేవనకొండకు రావడం జరిగిందన్నారు. రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకురావాలన్నారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి రైతుల సమస్యలపై దృష్టి సారించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులకు సన్నబియ్యంతో నాణ్యమైన బోజనం

: ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో విద్యార్థులకు సదుపాయాలు
: బాలుర ఉన్నత పాఠశాల విద్యాకమిటి చైర్మన్ సిహెచ్.శివకుమార్

ఆత్మకూరు,జూన్12,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించేందుకు ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేయడం హర్శించదగ విషయమని బాలుర ఉన్నత పాఠశాల విద్యాకమిటి చైర్మన్ సిహెచ్ శివకుమార్, పాఠశాల హెచ్ఎం నాగరాజులు తెలిపారు. గురువారం పట్టణంలోని జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో సన్నబియ్యంతో తయారు చేసిన బోజనం మొదటిరోజు విద్యార్థులకు పంపిణి చేయడం జరిగింది. ఒకవైపు పాఠశాలలు ప్రారంభం కావడంతో మరోవైపు విద్యార్థులు ఆకలితీర్చే విదంగా మధ్యహ్న బోజన పథకం అమలు చేయడం జరిగిందన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించి పాఠశాల అభివృద్ధికి అన్ని విదాలుగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తూందని వివరించారు. నాణ్యమైన చదువును అందించి 2025 - 26 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ముందస్తుగానే పాఠ్యపుస్తకాలు రావడం కిట్టు ఏర్పాటు చేయడం మరో శుభపరిణామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కార్పోరేట్ తరహాలో విద్యను అందించే విదంగా ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, నియోజకవర్గ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల తరపున విద్యా కమిటి చైర్మన్‌గా కృతజ్ఞతలు తెలియ జేశారు.పీఈటి దేవానంద్,ఉపాధ్యాయులు నయిమ్,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, పాల్గోన్నారు.

ఎన్‌డిఏ కూటమి ఏడాది పాలనలో అభివృద్ధి

: నంబరాలు చేసుకున్న తెలుగు తమ్ములు
: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో కార్యక్రమం
: రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడం కూటమి ప్రభుత్వానికి సాధ్యం

ఆత్మకూరు,జూన్12,ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా గురువారం పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం ముందు పట్టణ అధ్యక్షుడు జెట్టి.వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల అధ్యక్షుడు రవీంద్రబాబు, మండల ప్రధాన కార్యదర్శి షేక్.నబి, సొంపల్లె వెంకట్రావు, వరదరాజస్వామి ప్రాజెక్టు చైర్మన్ పోచా మల్లికార్జున రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు శివప్రసాద్‌రెడ్డి, ఆర్.సతీష్‌బాబు, వార్డు కౌన్సిలర్ గౌస్‌లాజం ఆధ్వర్యంలో బాణసంచారం చేసి కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏడాది పాలన పూర్తి కాకముందే రూ.150కోట్లతో అభివృద్ధి చేసిన చరిత్ర ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికే దక్కిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హమీలను నేరవేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజలకు వరాలు అందిస్తున్నారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్వయం చేస్తూ వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శ్రీరాములు, టిడిపి నాయకులు నూర్‌బేగ్, ఈశ్వర్‌రెడ్డి, శాలిపైల్వాన్, పకృద్దిన్, తిమోతి, శ్రీపతిరావుపేట నాగార్జున, సుబ్బారెడ్డి, బాపణంతాపురం డీలర్ ప్రసాద్‌రావు, చిన్న, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, వెంకటరమణ, శివశంకర్‌శర్మ, పాల్గోన్నారు.

బుక్కాపురంలో ఎన్.సి.డి 3.0 సర్వేపై లాట్ క్వాలిటీ అసెస్మెంట్

వెల్దుర్తి,జూన్12,ప్రభాతవార్త:

మండలంలోని బుక్కాపురం గ్రామంలో గురువారం ఎన్.సి.డి 3.0సర్వేపై లాట్ క్వాలిటీ అసెస్మెంట్ నాన్ కమ్యూనల్ వ్యాధుల 3.0సర్వేపై కర్నూలు మెడికల్ కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ప్రవీణ,10 మంది పి.జి ఇంటర్స్ వైద్యుల బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్వాలిటీ అసెస్మెంట్ సర్వేను సామాజిక వైద్యశాస్త్ర విభాగాధిపతి డాక్టర్.సుధాకుమారి,ప్రొఫెసర్ సింధియా శుభప్రదలు తనిఖీ చేశారు.క్వాలిటీ అసెస్మెంట్ జరుగుతున్న తీరును వారు పరిశీలించారు.బి.పి.షుగర్,ఎత్తు,బరువు,చుట్టూకొలత ఎలా తీస్తున్నారని తెలుసుకున్నారు.క్యాన్సర్ స్క్రీనింగ్ మొదలగు అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సర్వేలో అసోసియట్ ప్రొఫెసర్ డా.అరుణ,డిసియస్ డా.రాధ,అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.వెంకటేశ్వర్లు,రామళ్లకోట వైద్యాధికారి డాక్టర్.భువనతేజ,పి.జి సబిహా,లక్చరర్ సురేష్ కుమార్,ఎంపిహెచ్ఇ సత్యం,సూపర్‌వైజర్ మోహన్,ఎంఎల్‌హెచ్‌పి,ఏఎన్ఎం మద్దమ్మ పాల్గోన్నారు.

మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

-ఎంఇఒ-1 ఇందిర

వెల్దుర్తి,జూన్12,ప్రభాతవార్త:

కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని మౌలికవసతులతో నిర్మాణాలు చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ పిల్లలను చేర్పించాలని ఎంఇఒ-1 ఇందిర విద్యార్థుల తల్లితండ్రులను కోరారు.స్థానిక ఎంపిపిఎస్ మెయిన్ పాఠశాలను గురువారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ క్రమంలో అక్కడికి 1వ తరగతిలో తమ కుమారుడును చేర్పించేందుకు వెల్దుర్తికి చెందిన అబ్దుల్లా రాగా ఎంఇఒ ఇందిర స్వయంగా అతనితో మాట్లాడి ఆ విద్యార్థిని అడ్మిషన్ చేయించుకున్నారు.పుస్తకాలు,దుస్తులు,బ్యాగులు తదితర వస్తువులన్నీ పాఠశాలలకు చేరాయన్నారు.మధ్యాహ్నభోజనంలో తప్పనిసరిగా మెనూ పాటించాలని ఎంఇఒ వంట ఏజెన్సీ వారికి సూచించారు.

ఆహా..నరసింహా..

- 6 కి.మీల వరుగు పందెంలో ప్రథమ స్థానం..

కోసిగి, జూన్ 12, ప్రభాతవార్త:

ఏరువాక పౌర్ణమిని పురస్కారించుకుని కోసిగి గ్రామంలో ఏర్పాటు చేసిన పరుగు పందెంలో చింతలగేని నరసింహ ప్రథమ స్థానం వచ్చి ఆహా అనిపించుకున్నాడు..గురువారం ఆదోని రోడ్డులోని బాపులదొడ్డి గ్రామ క్రాస్ నుండి కోసిగిలోని కడపాలెం బీసీ కాలని వరకు సుమారు 6 కిలోమీటర్ల దూరంనుండి యువకులతో పరుగు పందెంను నిర్వహించారు.. ఈ పరుగు పందెంలో గ్రామం నుండి సుమారు వంద మంది దాకా యువకులు పాల్గొన్నారు..అయితే ఈ పరుగు పందెంను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చింతలగేని నాగేంద్ర తన కుమారుడు నరసింహులును పరుగు పందెంకు సిద్దం చేసాడు.. దీంతో రోజు కొంత దూరం పరుగెత్తె అలవాటును నేర్చుకున్నాడు.. దీంతో ఏరువాక పున్నమి సందర్భంగా గ్రామ పెద్దలు నిర్వహించిన 6కి.మీ పరుగు పందెంనుఅవలీలగా పరిగెత్తి ముందు స్థానం నిలిచాడు..గెలుపొందిన చింతలగేని నరసింహులును గ్రామ యువకులు భుజాలపై ఎత్తుకుని ఊరేగించారు..ఈ పరుగు పందెంలో ముందుగా వచ్చిన నరసింహులు అందరి చేత భళా అనుపించుకున్నాడు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువకులకు క్రీడల్లో శిక్షణఇస్తే జాతీయ స్థాయిలోకి వెళ్లే అవకాశం ఉందని వారు తెలిపారు..ఈ సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ మంజునాథ్, ఎస్ఐహనుమంత్‌రెడ్డిలు బందోబస్తును నిర్వహించడంతో పాటు గెలుపొందిన నరసింహను ప్రత్యేకంగా సిఐ, ఎస్ఐలు అభినందించారు.. అలాగే గ్రామ పెద్దలు గెలుపొందిన నరసింహను మెచ్చుకున్నారు..

గ్రామాల్లో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం

రుద్రవరం, జూన్ 12, ప్రభాతవార్త:

మండలంలోని పెద్దకంబలూరు, శ్రీరంగాపురం, మండలకేంద్రమైన రుద్రవరంలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ, భారత వ్యవసాయ పరిశోధనా మండలి, కృషి విజ్ఞానకేంద్రం యాగంటిపల్లి ద్వారా వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. రైతులు శాస్త్రీయ సలహాలు పాటించి పెట్టుబడి తగ్గించి వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశధన మండలి శాస్త్రవేత్త డా.వెంకటే శ్వర్లు, కెవికె శాస్త్రవేత ్తలు డా.ధనలక్ష్మి, హెడ్ డా.క్రిష్ణమూర్తి పాల్గొని ఖరీఫ్ ముందు చేపట్టాల్సిన సన్నద్ధత కార్యక్రమాలను వివరించారు. ఇందులో భూసార ఆధారిత ఎరువుల యాజమాన్యం, ప్రస్తుతం పంటల్లో వేయాల్సిన మోతాదును వివరిం చారు. మొక్కజొన్న, వరి పంటల్లో సస్యరక్షణ చర్యలైన విత్తనశుద్ధి, తెగుళ్లు, పురుగుమందుల యాజ మాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. భూసారాన్ని పెంచడానికి చేపట్టవలసిన సేంద్రీయ పద్ధతులను వివరించారు. జీవామృతం వినియోగం వల్ల ఎరువుల వాడకాన్ని తగ్గించడమే కాకుండ తెగుళ్ల బెడదను తగ్గించవచ్చునని తెలియజేశారు. వ్యవసాయశాఖ అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కలి ్పించారు. ఉద్యానపంటల్లో అధికదిగుబడులు పొందాలంటే మైలైన రకాల ఎంపిక అవసరమన్నారు. ప్రస్తుతం చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, ఫహీమా తబస్సుమ్, అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ డివిజనల్ అధికారి హరిబాబు, రైతుసేవాకేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

స్మశాన స్థలంలో ఇళ్ళపట్టాలు ఇచ్చిన రెవిన్యూ అధికారులే సమస్య కారణం

కర్నూలు విద్య, జూన్ 12, ప్రభాతవార్త

శ్మశానంగా వాడుకుంటున్న స్థలంలో ఇళ్ళపట్టాలు ఇచ్చి రెవిన్యూ అధికారులే ఈసమస్యకు ఘర్షణకు కారణమయ్యారని విశ్వహిందూ పరిషత్ నాయకులు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం చెన్నహాళ్లి గ్రామ ప్రజలు హిందువులు చేసుకుంటున్న విన్నపం ఏమనగా మాగ్రామం ఏళ్ళ క్రితం వెలసింది అప్పటి మేం మా గ్రామ స్మశాన వాటికగా గ్రామ సర్వేనం.113లో 3.83 ఎకరాలు మరియు 114లో 1.02 ఎకరాల భూమిని మా గ్రామ అవసరాల నిమిత్తం హిందూ స్మశానవాటికగా వాడుకుంటున్నాం ఈ భూమి రెవిన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూమి మరియురాష్ట్ర సీలింగ్ భూమిగా ఉంది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఎటువంటి అటంకం లేకుండా గ్రామంలో కలిసిమెలసి ఈస్థలాల్లో శవఖనన కార్యక్రమాలునిర్వహిస్తున్నాం. ఈమధ్య కాలంలో గత ప్రభుత్వం ఇదేస్థలంలో కొంత భూమి ఇళ్ళస్థలాల పట్టాలుగా ఇవ్వడం జరిగింది. ఇది అక్రమం అని మేం అడ్డుచెప్పినా రాజకీయ ఒత్తిడి ఎస్సి మాదిగలకు ఇచ్చారు. ఇందులో కొందరు ఇళ్లు నిర్మించారు. ప్రస్తుతం గ్రామంలో ఎస్సీలు ఈస్థలంలో శవకార్యక్రమాలు చేసుకోవడాన్ని అడ్డుపడుతున్నారు. మేం వారితో గొడవ పడకుండా ఇబ ్బందితో కార య్రక్రమాలు చేసుకుంటున్నాం. ఈకారణంగా గ్రామంలో దారుణంగా పరిస్థితులు నెలకొన్నాయి. మండల రెవిన్యూ అధికారులు పోలీస్ అధికారులు కల్పించుకుంటే గానీ శవ అంతిమ కార్యక్రమాలు చేసుకోవడానికి వీలు లేని పరిస్థితులు ఏర్పడ్డాయి. కార్యక్రమంలో టిసి మద్దిలేటి విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు టి ప్రతాప్‌రెడ్డి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర విశేష సంపర్క్ ప్రముఖ్, శివ సాయినాథ్, గుజరాతి సురేష్, సంకల్పపురం బాబురావు, చెన్నేహాళ్లి గ్రామ ప్రజలు కర్నూలు జిల్లా కలెక్టర్ అడ్మినిస్ట్రేషన్ అఫీసర్‌కు వినతి అందజేయడం జరిగింది.

ఏడాది కూటమి పాలనతో సంబరాలు చేసుకున్న శ్రేణులు

కోడుమూరు,జూన్ 12, ప్రభాతవార్త ఃి

రాష్ట్రంలో కూటమి పాలనొచ్చి ఏడాదైన సందర్భంగా గురువారం కోడుమూరులో తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీల ఆద్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ముందుగా శ్రేణులు కేకు కట్ చేసి విజయోత్స వ సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్రంలో గత వైసీపీ విద్వంస పాలనను అంతమొందించి కూటమి నాయకత్వాన్ని స్వాగతించి సుపరిపాలనకు బాసటగా నిల్చిన ప్రజల తీర్పు చిరస్మరణీయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భాగస్వామ్యంతో భారత ప్రధాని నరేంద్రమోడీ సహకారంతో కొనసాగుతున్న ఏడాది కూటమి పాలన విజయవంతమైందన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజల ఆకాంక్షలను తీర్చేందుకు శక్తి వంచనల్లేకుండా పనిచేస్తూ అనేక సమస్యలను,ఆర్థిక సవాళ్లను దాటుకొని ఏడాది కాలంలోనే పేదల సేవల్లో పెంచన్లు,అన్నక్యాంటీన్లు,దీపం,తల్లికి వందనం,మెగా డీఎస్సీ,అన్నదాత సుఖీభవ పథకాలను అమలుల్లోకి తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు గోపాల్‌నాయుడు, గంగాధర్ నాయుడు,రామక్రిష్ణారెడ్డి,బడెసా గౌడ్, బలరామ్,కె.యి రఘు బాబు, బ్రిటీష్ రాముడు, గోరంట్ల మధు, శంకర్‌రెడ్డి,డీలర్ క్రిష్ణ, కౌలుట్ల,వర్కూరు అయ్యప్ప ,నురేంద్ర,మధుపాల్గొన్నారు.

శ్రీశైలంలో పారిశుధ్య స్వచ్ఛసేవా కార్యక్రమం

శ్రీశైలంప్రాజెక్టు,జూన్12,ప్రభాతవార్త:

శ్రీశైలక్షేత్రంలో పారిశుధ్య కార్యక్రమానికై క్షేత్రపరిధిని 6జోన్లుగా మరియు 11 సెక్టార్లుగా,66 ప్రదేశాలుగా విభజన చేసి గురువారంనాడు పారిశుధ్య స్వచ్ఛసేవా కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని క్షేత్రంలోని పలు ప్రధాన రహదారులు,ఆరుబయలు ప్రదేశాలు మొదలైన చోట్ల ఈ పారిశుధ్య కార్యక్రమం నిర్వహించబడింది.ఈ పారిశుద్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకుగాను ప్రతి జోన్‌కు కూడా దేవస్థానం యూనిట్ అధికారులను,పర ్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది.అదే విదంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపు అన్ని విబాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈఒ రమణమ్మ,ఈఈ నరసింహారెడ్డి,ఏఈఒలు వేంకటేశ్వరరావు, మల్లికార్జునరెడ్డి,స్వాములు,పర్యవేక్షకులు శివప్రసాద్, ఉమేష్,నాగేశ్వరరావు, శ్రీనివాసులు దేవస్థానం పలువురు అదికారులు, సిబ్బంది,శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం - ముద్దాయి అరెస్టు

వెలుగోడు, జూన్ 12, ప్రభాతవార్తఃి ఆత్మకూరు డిఎస్పీ ఉత్తర్వుల మేరకు ఆత్మకూరు రూరల్ సిఐ పర్యవేక్షణలో గురువారం బి సురేష్ తన సిబ్బందితో వెలుగోడు మండల పరిధిలోని మోత్కూర్ గ్రామం నందు కార్డెన్ సెర్చ్ అపరేషన్ నిర్వహించారు. ఈకార్డెన్‌సెర్చ్‌లో షే

అమరావతి నగర్ లో సమస్యల పరిష్కారానికి సహకరించండి.

: కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ

ఆదోని ,జూన్ 12, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ వార్డులో డ్రైనేజీలు, రోడ్లు లేక వర్షం వస్తే ప్రజలు బయట తిరుగలేని పరిస్థితి ఉందని కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ రోజు ఉదయం అమరావతి నగర్ కాలనీలో ప్రజలతో కలిసి వీధులలో లలితమ్మ పర్యటించారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ నేను వైఎస్సార్ పార్టీ వీడి వార్డు అభివృద్ధికోసం బిజెపి పార్టీలో చేరానని కక్షగట్టి మా వార్డుకు సంభందించిన రోడ్లు డ్రైనేజీలకు సంబంధించిన అంశాలను ఆమోదించకుండా ఒక సంవత్సర కాలమునుండి నా అమరావతి నగర్ వార్డును నిర్లక్ష్యం చేస్తున్నారని కౌన్సిలర్ లలితమ్మ ఆవేదన వ్యక్తంచేశారు. దీనికితోడు మున్సిపల్ కమీషనర్

టౌన్లో బాగా అభివృద్ధి చెందిన వార్డులలో తిరగడం నాలుగు ఫోటోలు తీసుకోవడం మీడియా ద్వారా ప్రచారం చేసుకొని ఆదోని లో అంతా బాగుంది అని భ్రమలు కల్పిస్తున్నారని కమీషనర్ తీరును విమర్శించారు. అలా కాకుండా వర్షం వచ్చినప్పుడు లేదా కౌన్సిలర్ ఏదైనా సమస్యలు కమీషనర్ దృష్టిలో ఉంచినప్పుడు వెంటనే స్పందించి వార్డులలో పర్యటించి సమస్యలు తెలుసుకుని ఆయన పరిధిలో పరిష్కారం చూపకపోవడం కూడా ప్రధాన కారణమని లలితమ్మ వివరించారు. ఇప్పటికైనా సరే ఆదోని లో మున్సిపాలిటీ లో వైఎస్సార్ పార్టీ చైర్మన్ అధికారములో ఉంది కాబట్టి నేను బిజెపి పార్టీలో చేరానని నా వార్డుపైన వివక్ష చూపకుండా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని చైర్మన్, మున్సిపల్ కమిషనర్ రోడ్లు,డ్రైనేజీల సమస్యల పరిష్కారానికి సహకరించాలని చేతులు జోడించి వేడుకుంటున్నానని లలితమ్మ అర్థించారు.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ మాట్లాడుతూ నా భార్యను కౌన్సిలర్గా గెలిపించిన ప్రజలకు ఏవైనా సమస్యలు వస్తే ప్రజలతోనే ఉండి ప్రజలను కలుపుకుని సమస్యల పరిష్కారానికి ఎదురునిలిచి పోరాటం చేస్తామేగాని గెలిపించిన ప్రజల నమ్మకాన్ని గాలికి వదిలేసి రాజీనామా చేయడం, ప్రజాసమస్యలు పరిష్కారం చూపకుండా పారిపోవడం లేదా మనం తప్పును కప్పిపుచ్చుకోవడానికి తోటి కౌన్సిలర్లపైన అభాండాలు వేయడం మాకు అలవాటు లేదని మధుసూనశర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

జనాభా నిర్వహణ సర్వే పగడ్బందీగా నిర్వహించాలి

– ఎంపీడీఓ వరలక్ష్మి

హాలహార్వి, జూన్12, ప్రభాతవార్త:

జనాభా నిర్వహణ సర్వే పగడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. గురువారం సా ్థనిక మండల పరిషత్ కార్యాలయంలో జనాభా నిర్వహణ సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులు వివరాలు, కుటుంబంలో ఎంతమంది సభ్యులు ఉన్నారు. తదితర వివరాలను సర్వే రిపోర్టులో పొందుపరచాలని ఆదేశించారు. అలాగే కుటుంబంలో ఎవరు ఏఏ వృత్తులు చేస్తున్నారు అనే అంశాలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు సర్వే నిర్వహణ పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఈఒపీఆర్డీ మల్లికార్జున, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

-అన్నారపు శేషిరెడ్డి

వెలుగోడు, జూన్ 12,ప్రభాతవార్తః

రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గనాయకులు అన్నారపు శేషిరెడ్డి అన్నారు. గురువారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా వెలుగోడు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేక్ కటిచేసి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి మండల అధ్యక్షులు కలాం, టౌన్ ప్రసిడెంట్ మోమిన్ రసూల్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం రెండు కళ్లలాంటివన్నారు. సంవత్సరకాలంలోనే రాష్ట్రం అనేక విధాలుగా అభివృద్ధిచేశారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ ఖలీం ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి శీలం వీరభద్రుడు, ఇథాయత్ అలిఖాన్, అమీర్ హంజా, డాక్టర్ జాకీర్ వుశేన్, రేగడగూడూరు కృష్ణారెడ్డి, వేల్పనూరు రెడ్డి గారి కృష్ణారెడ్డి, బోయరేవుల సూర్యనారాయణరెడ్డి, కులాయప్ప, యల్లాల కృష్ణుడు, రాము, సంజీవయ్య, జనసేన నాయకులు షాలు బాష, బిజెపి నాయకులు నాగేశ్వర్రావు, మోహన్రెడ్డి, మాజీ ఎంపిటిసి రమణ, మజీద్ఖాన్, సయ్యద్ వాసం పుల్లయ్య, లింగమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి పాలనకు ఏడాది పూర్తి.. కేక్ కట్చేసి సంబరాలు చేసుకున్న టిడిపి నాయకులు

పాములపాడు రూరల్, జూన్ 12,ప్రభాతవార్తః

గత సంవత్సరం జూన్ 12వ తేది టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి సంవత్సరం కావడంతో పాములపాడు మండల కేంద్రంలో టిడిపి నాయకులు కేక్ కటిచేసి చంద్రబాబు సుపరిపాలనపై టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. టిడిపి మండల నాయకులు హరినాథ్రెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామిలు నేరవేరుస్తు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తు ముందుకు సాగుతుందన్నారు. ఇచ్చిన హామిలను సంవత్సరంలోపు ఉచిత గ్యాస్, తల్లికి వందనం, రూ.4 వేల పెన్షన్, మెగా డిఎస్సీ అమలు చేసిందన్నారు. అన్నదాత సుఖీభవ ఈనెలలో మరియు ఆగష్టు 15న ఉచిత బస్సు హామిలన్నింటిని నేరవేర్చేదిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఓ పక్క సంక్షేమ పథకాలు, మరో పక్క రాష్ట్రాభివృద్ధి అలాగే గోదావరి జలాలను బానకచర్లకు తెచ్చి రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి అవిశ్రాంతంగా పనిచేస్తుదన్నారు. రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల నాయకులు తిమ్మారెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్రెడ్డి, ఎన్ కృష్ణయ్య, బాలమల్లేశ్వర్రెడ్డి, రాము చౌదరి, నబి రసూల్, జలాల్సా, లింగేష్గౌడ్, కరీం బాషా, వివిధ గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసానికి స్పందన

చాగలమర్రి, జూన్ 12, ప్రభాతవార్త:

మండలకేంద్రమైన చాగలమర్రిలోని అంగన్వాడీకేంద్రాల్లో గురువారం అంగన్వాడీ టీచర్లు చిన్నపిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాన్ని వేదపండితుల సమక్షంలో వేదమంత్రాల మధ్య నిర్వహించగా మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఐసిడిఎస్ సిడిపిఓ తేజస్విని, మండల సూపర్వైజర్ సుశీల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకగా చేపట్టిన అంగన్వాడీ పిలుస్తోందిఇ అనే కార్యక్రమం ద్వారా అంగన్వాడీ బడి ఈడు పిల్లలను అంగన్వాడీ రికార్డులలో నమోదు చేసుకుంటున్నా మన్నారు. ఇంటింటికి వెళ్లి అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులను చేర్పించాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు. పూర్వ విద్య నుంచే ఉన్నతశిఖరాలను అధిరోహించుటకు అంగన్వాడీ కేంద్రాలే పునాదులన్నారు. ఆరోగ్యకార్యకర్తలు,ఆశవర్కర్లు, అంగన్వాడీ కేంద్రాలలో వైద్యసేవలతో పాటు టీకాలు వేయిస్తారన్నారు. అంగన్వాడీ కేంద్రాల నుంచి ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని కూడ సకాలంలో పొందాలన్నారు. మాతాశిశుసంరక్షణ ఐసిడిఎస్ లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, హసీనా, వహిదా, ఇందుమతి, కాకిసుజాత, మైమూన్, మాబుచాన్, జిఎంఎస్కె. సౌభాగ్యవంతం, నాగలక్ష్మి, సంజీవమ్మ, రజిని, పద్మావతి, అనురాధ, నాగమణి, రహమత్, సువర్ణ, కళావతి, రెహనా, అంగన్వాడీ సహాయకులు మేరీ, సుజాత, మాబుచాన్, దిల్షాద్, గుర్రమ్మ, అంగన్వాడీ కేంద్రాల లబ్ధిదారులు, వారి పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

-కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలి

కర్నూలు విద్య, జూన్ 12,ప్రభాతవార్తః



జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు కె రమణకుమార్ డిమాండ్ చేశారు. నగరంలో టౌన్మోడల్ డివిఈఓకు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నారాయణ, శ్రీచైతన్య, ఎస్ఆర్ మాస్టర్ మైండ్స్, మొంటికళాశాలల్లో విచ్చలవిడిగా ధనమే ధ్యేయంగా ఫీజులదోపిడి చేస్తు విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్యాంపస్ ఒక జిల్లాలో ఉంటే జిల్లా వ్యాప్తంగా పిఆర్వోల చేత అడ్మిషన్లు చేస్తు ఎన్నికల ప్రచారాన్నిమించికార్పొరేట్ విద్యాసంస్థలు మాయమాటలు చెప్పి ప్రచారం చేస్తు అక్రమ అడ్మిషన్లు చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపులేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈకార్యక్రమంలో పిడిఎస్యు నగర ఉపాధ్యక్షులు అస్లాంబాష, రాము, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వలభవిష్యత్తుకు ప్రభుత్వం చేయూత

చాగలమర్రి, జూన్ 12, ప్రభాతవార్త:

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేయూతనిందిస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్రమైనార్టీ ఉపాధ్యక్షులు ఎంఎస్.అస్సర్బాష, పాఠశాల చైర్మన్ జల్సాగౌస్ అన్నారు. గురువారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రభుత్వం అందించిన స్కూల్కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్.అస్సర్బాష మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండ ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అప్పట్లో ఇంగ్లీషు విద్యను ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థినిలు ఎందరో ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారన్నారు. బ్యాగ్స్, పాఠ్యపుస్తకాలు, బూట్లు, బెలు ్టలు, మధ్యాహ్నభోజనం,మంచి విద్యను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు విద్యార్థినీలు బాగా చదివి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదోపాధ్యాయులు జీవయ్య, ఐడికె.శాస్త్రీ, వార్డు సభ్యులు మౌలాలి, శివశంకర్, సురేష్, దాదాపీర్, మహబుబ్బాష, మోహన్రాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏడాది కూటమి పాలన బేష్...

-యన్ వెంకటరామరాజు

కర్నూలు విద్య, జూన్ 12, ప్రభాతవార్తః

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరకాలంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న విజినారి నాయకుడు రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు యన్ వెంకటరామరాజు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది పాలనలో బ్రహ్మణుల కోసం ఇచ్చిన హామిలు నేరవేర్చాలని ఆయన తెలిపారు. దేవాలయాల్లో పనిచేసే అర్చకుల జీతాలు పెంచారని దూప దీప నైవేద్యంగా ఇచ్చేపెంచడాన్ని అలాగే వేద విద్యార్థులకు నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు అందిస్తున్నారని ఆయన తెలిపారు త్వరలో బ్రహ్మణ కార్పొరేషన్కు నిధులు కేటాయించాలని అన్ని పథకాలను పునరుద్దరణ చేయాలని రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమంసమాఖ్య తరుపున విజ్ఞప్తి చేస్తున్నట్లు అధ్యక్షులు యన్ వెంకటరామరాజు తెలిపారు.

14న సచివాలయాల వద్ద యోగా కార్యక్రమాలు

-ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్

చాగలమర్రి, జూన్ 12, ప్రభాతవార్త:

మండలంలోని అన్ని సచివాలయాల నందు యోగాంధ్ర వేదుకలు ఏర్పాటుచేసి సిటిజన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న అందరితో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ గురువారం తెలిపారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి జారీ చేసిన మౌఖిక ఆదేశాలను సంబంధిత సచివాలయాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 14న ఉదయం 7గంటలకు యోగా అభ్యాస కార్యక్రమాలను శిక్షణ పొందిన వారితో నిర్వహించాలని సూచించారు. యోగాభ్యసన కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరు ఉదయం 7గంటలకు ఖచ్చితంగా హాజరయ్యే విధంగా చూడాలన్నారు. యోగ కార్యక్రమాలకు ముందురోజు టాంటాం వేయించి విజయవంతం చేయాలన్నారు. యోగాంధ్ర వేదికల వద్ద యోగచేసే వారికి సౌకర్యార్థంగా గ్రీన్మ్యాట్, తాగునీటివసతి, మైకు ఏర్పాటుచేయాలన్నారు. అని న్ని గ్రామపంచాయతీల్లో ఎన్నికకాబడిన ఎంపిటిసిలు, సర్పంచ్లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యే విధంగా తెలియజేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

ఉన్నత ఆశయంతో విద్యను అభ్యసించాలి

వెలుగోడు, జూన్ 12,ప్రభాతవార్తః

విద్యార్థులు ఉన్నత ఆశయాలు కలిగి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి అన్నారు. గురువారం వెలుగోడు పట్టణ మోడల్ స్కూల్లో ప్రభుత్వం నుండి విద్యార్థులకు మంజూరయిన స్కూల్ బ్యాగ్స్ యూనిఫాం బుక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా వెలుగోడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నుండి మంజూరైన సూ ్కల్ కిట్లను టిడిపినాయకులు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ నళిని, విద్యాకమిటీ చైర్మన్ సునీత, మండల టిడిపి అధ్యక్షులు కలాం, టిడిపి టౌన్ ప్రసిడెంట్ మోమిన్ రసూల్, పట్టణ కార్యదర్శి శీలం వీరభద్రుడు, ఖలీల్, ఇదాయత్అలిఖాన్, సీనియర్ టిడిపి అవార్డు గ్రహీత అమీర్ హంజా,డాక్టర్జాకీర్ ఉశేన్, రఘుస్వామిరెడ్డి, టైలర్ సయ్యద్, సర్పరాజ్ ఖాన్, రఘు,సంజీవయ్య, రాజాచారి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ముందుజాగ్రత్తచర్యలు

చాగలమర్రి, జూన్ 12, ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ముందుజాగ్రత్తచర్యగా ఆల్బాసైపర్మైత్రిన్ మందులను పిచికారి చేస్తున్నట్లు మలేరియా సబ్యూనిట్ అధికారి వై.శివచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మలేరియా వారోత్సవాల్లో భాగంగా గురువారం ఎం.తండాలో ఆల్బాసైపర్మైత్రిన్ మందులను స్ప్రే చేశామన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ప్రజలు ఇంటిపరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడైనా మురికి ఉంటే వెంటనే శుభ్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముత్యాలపాడు క్లస్టర్ విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, కృష్ణమ్మ, రాముడు, ఆశ కార్యకర్తలు, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నరేంద్రమోడీ విధానాలతో పేదలు ఎప్పుడు ధనవంతులు కాలేరు

కర్నూలు, జూన్ 12, ప్రభాతవార్త:

దేశ ప్రధాని నరేంద్రమోడీ అనుసరిస్తున్న విధానాలతో పేదలు ఎప్పటికి ధనవంతులు కాలేరని భారతకమ్యూనిస్టుపార్టీ సీనియర్ నాయకులు కె.జగన్నాథం, కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి మునెప్పలు అన్నారు. గురువారం కర్నూలు నగరంలో నిర్వహించిన పార్టీ శాఖ మహాసభలు, సమావేశాల సందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి పార్టీ నగరకార్యవర్గ సభ్యులు నల్లన అధ్యతవహించారు. ముఖ్య అతిథులు కె.జగన్నాథం, మునెప్పలు మాట్లాడుతూ అదానీ, అంబానీలు ధనవంతులైనంత మాత్రాన దేశం అభివృద్ధి చెందనట్లు కాదన్నారు. కేవలం 5కిలోల బియ్యం ఇస్తున్న ప్రధానికి పేదల కష్టాలు తెలియవని విమర్శించారు. నల్లధనం తెచ్చి ప్రజలఖాతాల్లో రూ.15వేలు, ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న నాయకులు చంద్రబాబు, జగన్మోన్రెడ్డి, పవన్కళ్యాణ్లు ప్రధాని మోడీ భజన చేస్తూ ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయారని విమర్శించారు. విశాఖ ఉక్కును ప్రైవేట్పరం చేస్తే మోడీ జిందాబాద్ అంటున్నారే తప్ప ఇచ్చిన హామీలను పట్టించుకోలేదన్నారు. కర్నూలు నగరంలో సమ్మర్ స్టోరేజి ట్యాంక్, పేదమధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చిన టిడ్కో గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి లబ్దిదారులకు అప్పజెప్పాలని డిమాండుచేశారు. ప్రతిరోజు టిడ్కో గృహాల వద్దకు ఆర్టిసి బస్సు సదుపాయం కల్పించాలని వారు కోరారు. అలాగే నూతనంగా ఎన్నికైన కార్యవర్గాలకు దంభోళం శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. ఈ మహాసభలో కార్యవర్గ సభ్యులు నాగరాజు, ఈశ్వర్, ఎఐటిసి డిప్యూటీ సెక్రటరీ రామాంజి, గణేష్, అశోక్, సుధాకర్, లక్ష్మీదేవమ్మ, మహిళలు జయమ్మ, లక్ష్మీదేవి, బీబీ, బి.రాముడు, మాణిక్యం, శ్రీను, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

ఐఐటియుసి నాయకుల డిమాండ్

కర్నూలు, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో యాజమాన్యం తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఎఐటియుసి నాయకులు డిమాండు చేశారు. ఇందులో భాగంగా గురువారం ఎఐటియుసి రాష్ట్రసమితి పిలుపుమేరకు డిఆర్ఓకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎఐటిఇయుసి జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ విశాఖ ఉక్కుఫ్యాక్టరీలో తొలగించిన 2,500 మంది కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఎనిమిది నెలల క్రితం తొలగించిన కార్మికుల కోసం అఖిలపక్ష కార్మికసంఘాల ఆధ్వర్యంలో బాధితులకు అండగా ఉద్యమం చేపడుతున్నామన్నారు. కేంద్రమంత్రి కుమారస్వామి ఉక్కుపరిశ్రమను ఎటువంటి పరిస్థితుల్లో ప్రైవేటీ కరణ చేయమని రూ.11,450కోట్లు నిధులు విడుదల చేశామని చెబున్నారన్నారు. అధికారంలోనికి వస్తే ఉక్కుపరిశ్రమను కాపాడతామని హామీ ఇచ్చిన కూటమిప్రభుత్వం నిరాహారదీక్షలు చేస్తుంటే పోలీసులను ఏర్పాటుచేసి తొలగించాలనడం సబబుకాదన్నారు. ఈనెల 21న యోగాంధ్రలో భాగంగా విశాఖకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్, డిప్యూటీ కార్యదర్శి రామాంజనేయులు, తదితరులు డిఆర్ఓను కలిసిన వారిలో ఉన్నారు.

మూడు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలను అంగన్వాడీ పిలుస్తోంది

ఆళ్లగడ్డ, జూన్ 12,ప్రభాతవార్తః

మూడు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలను అంగన్వాడీ పిలుస్తోంది. ఈనెల 9వ తేది నుండి 17వ తేది వరకు నిర్వహిస్తున్నామని తల్లులు తమ పిల్లలను అంగన్వాడీకేంద్రాలకు పంపాలని సిడిపిఓ తేజేశ్వరి తెలిపారు. గురువారం వైపీపీఎం కళాశాలలో అంగన్వాడీ సూపర్వైజర్లు దస్తగిరమ్మ, పార్వతిల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయి 66 మంది పిల్లలకు పూజారించే సరస్వతిదేవి పూజ చేయించి అక్షరాభ్యాసం చేయించారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ అర్బన్, రూరల్ పరిధిలోని 83 అంగన్వాడీ సెంటర్లకు సంబంధించి పిల్లలు, వారి తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు అయాలు పాల్గొన్నారు.

ఘనంగా అంగన్వాడీ బాలబాలికల పట్టభద్రుల దినోత్సవం

రుద్రవరం, జూన్ 12, ప్రభాతవార్త

మండలంలోని ముత్తలూరు గ్రామంలోని 1,2,3 సెంటర్ల నుంచి అంగన్వాడీకే ంద్రంలో బాలవికాస శిక్షణ కార్యక్రమమును ముగించుకుని ప్రాథమిక పాఠశాలకు ఉన్నతి సాధించిన బాలబాలికలకు ఘనంగా వీడ్కోలు పలికారు. గురువారం ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాటల ద్వారా మనోవి కాసం చెందిన సుమారు 20మంది విద్యార్థ ్థలకు సృజనాత్మకతను ఆవిష్కరిస్తూ అంగన్ వాడీ టీచర్లు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఈ ఆనందకరమైన వేడుకను విద్యార్థుల తల్లిదండ్రులు తిలకిస్తూ ఎంతో సంతోషం చెందారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పాఠశాల పట్ల మక్కువ ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరమ్మ, సుగుణశ్రీ, రాజకుమారి,ఆంగన్వాడీ ఆయాలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బెలుంగుహల్లో నిర్వహించే యోగాంధ్రను విజయవంతం చేయండి

– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి

ఈనెల 13న బెలుంగుహల్లో నిర్వహించ నున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిబ ంది సమిష్టి కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం యోగాంధ్ర కార్యక్రమంపై జాయింటు కలెక్టర్, డిఆర్ఓ రామునాయక్, ఆర్డిఓలు, ఎంపిడిఓలు, మున్సిపల కమీషనర్లు, జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజుకుమారి మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 13న బెలుంగుహల్లో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై యోగాసనాలలో పాల్గొని విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల ఆర్డిఓ, జిల్లా పర్యాటకశాఖ అధికారిని ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో 5వేల స్థలాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహించేలా ప్రదేశాలు నమోదు చేశామన్నారు.. సంబంధిత ప్రదేశాల్లో ఈనెల 21న అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా ఏ విధంగా అయితే యోగ నిర్వహిస్తామో అదే విధంగా ఈనెల 14న ఉదయం 7గంటల నుంచి 8గంటల వరకు డెమో నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని యోగా మాస్టర్ ట్రైనర్స్‌కు అందజేసి యోగ కార్యక్రమంలో పాల్గొనే వారికి గ్రీన్ మ్యాట్స్ ఏర్పాటుచేయాలన్నారు. దేశ ప్రధాని మొత్తం మీద లక్ష ప్రదేశాల్లో యోగా చేయాలని సంకల్పించారన్నారు. మన రాష్ట్రంలో లక్ష ప్రదేశాల్లో యోగా కార్యక్రమాలు చేపట్టినట్లయితే రికార్డు స్థాయిలో నిర్వహించగలిగిన వారమవుతామన్నారు. అన్ని ప్రదేశాల్లో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాల ఫోటోలను తీసి అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు ఏదో ఒక గ్రామం, మండల నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్‌లో తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. జిల్లాలోని స్పోర్ట్స్ కాంప్లెక్సులో కార్యక్రమం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేవించారు. ఈనెల 14, 21 తేదీల్లో జరిగే కార్యక్రమంపై స్థానిక ప్రజాప్రతినిదులకు సమాచారం అందించి ఆహ్వానించాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులందరికీ యోగాంధ్ర యాప్‌లో నమోదు చేసిశిక్షణ ఇచ్చి 14న యోగా కార్యాలయంలో పాల్గొనేలా చూడాలన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో కూడ యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించేలా చూడాలన్నారు. మండల, జిల్లాస్థాయిలో జరిగే అన్ని కార్యక్రమాల్లో అందరు పాల్గొనేలా చర్యలు తీసుకోవాని కలెక్టర్ సూచించారు.

ప్రజల ఆశీర్వాదంతో ఎన్డీఏ కూటమి పాలన ఏడాది పూర్తి

: ఆదోని టీడీపీ మాజీ ఇంచార్జ్ గుడిసె అది కృష్ణమ్మా

ఆదోని జూన్ 12 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం ఏర్పాటై నేటికి ఏడాది పూర్తి అయ్యింది.టీడీపీ మాజీ ఇంచార్జి అది గుడిసె కృష్ణమ్మ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన గుడిసె కృష్ణమ్మ నివాసము నందు కేక్ కటింగ్ నిర్వహించారు.నందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకుంది. ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అని ఆమె తెలిపారు. తొలి అడుగులోనే ప్రజల్లో భరోసాను కలిగించిందని.మలి అడుగు కూడా విజయవంతం అవ్వాలని కోరుకుంటూ సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలతో కూడిన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి చేసుకుంది. ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తి వంచన లేకుండా ప్రతి రోజూ పని చేస్తున్నాం. అనేక సమస్యలను, ఆర్థిక సవాళ్లను దాటుకుని ఏడాది కాలంలోనే పేదల సేవలో, పెన్షన్లు, అన్న క్యాంటీన్లు, దీపం2, తల్లికి వందనం, మత్స్యకార సేవలో లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమల్లోకి తెచ్చాం. మెగా డీఎస్సీతో టీచర్ ఉద్యోగాలు.. పెట్టుబడులతో ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనకు అడుగులు వేశాం.55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సహా రైతు సంక్షేమానికి పలు నిర్ణయాలు తీసుకున్నాం.ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సాయం అందిస్తాం.ఇరిగేషన్ ప్రాజెక్టు పనులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ప్రతీ ఎకరాకు నీళ్లిచ్చే కార్యక్రమం చేపట్టాం. రాజధాని నిర్మాణం, పోలవరం పనులను మళ్లీ గాడిన పెట్టాం. రైల్వే జోన్ సాధించాం. స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించాం. మీ ఆశీర్వాద బలంతో రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా మాట ఇస్తున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మురళి, విఎం గోపాల్, సాదిక్ వలి, ఓంకార్, బంగారుబాబు, వీరేష్, రాఘవరెడ్డి, బాబురావు చిరంజీవి మాంత్రికి వెంకటేష్, ముని, వాల్మీకి చంద్ర, పురుషోత్తం, కుప్పగల హనుమంతు, అంజి, బి టి రామ నాయుడు, ఇంద్రనగర్ దేవేంద్ర, అబ్దుల్, అశోక్,అంజి మహాలింగప్ప, కాసిం శేఖర్ చిన్నస్వామి ప్రభు రమేష్ ఆంజనేయులు చిన్నారెడ్డి అల్లప్ప, లక్ష్మీనారాయణ, పెద్ద చిట్టి, బ్రహ్మయ్య, భీమా, వెంకటేష్ శివకుమార్, బ్రహ్మయ్య, పాడేగల్ రామాంజనేయులు, రాజశేఖర్ రెడ్డి, రంగన్న, మహాలింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సవితమ్మను కలిసిన నాయకులు

ఆలూరు, జూన్12, ప్రభాతవార్త:

మంగళగిరిలోని ఈసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవితమ్మను కార్యాలయంలో కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, డైరెక్టర్‌లు రామకృష్ణ, పరిమళ, ఎండీహళ్లి సర్పంచ్ సుధాకర్‌లు గురువారం కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను మంత్రికి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని భీరప్పగుడి పూజారులకు గౌరవ వేతనం అమలుకై సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి సీఎంకు విషయం తెలియజేస్తానని చెప్పారు.

బాధితకుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా

వెలుగోడు, జూన్ 12,ప్రభాతవార్తః

బక్రీద్ పండుగ రోజు స్మృతివనం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సమీర్, సనావుల్లా గృహాల వద్దకు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి గురువారం పరామర్శించారు. ఈసందర్ బంగా ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని, బాధిత కుటుంబాలకు ఏకష్టం వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అదేవిధంగా మృతిచెందిన యువకుల ఆత్మకు శాంతికలగాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకిచెందిన అక్షయ్య తల్లి పక్షవాతంతో వైద్యం చేయించుకొని ఇంటి వద్ద ఉన్న ఆమెను కూడ ఆయన పరామర్శించారు. ఈయన వెంట వైసీపీ పార్టీ నియోజకవర్గం సమన్వకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, షంషీర్ అలి, ఖాదర్ వలి, నాయకులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, నూర్ అహమ్మద్, జైనులాద్దిన్ తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

నంద్యాల మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శేషన్న

నంద్యాల, జూన్ 12,
ప్రభాతవార్త ప్రతినిధి

నంద్యాల మున్సిపాల్టీ నూతన కమిషనర్‌గా శేషన్న గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఈయన నంద్యాల మున్సిపల్ కమిషనర్‌గా నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాల్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఉన్నతాధికారులు, రాష్ట్రప్రభుత్వం, మంత్రుల సహకారంతో మున్సిపాల్టీ పురోభివృద్ధికి కృషి చేస్తానని శేషన్న తెలిపారు.

సంగమేశ్వర గర్భాలయాన్ని చుట్టుముట్టిన కృష్ణాజలాలు

కొత్తపల్లె, జూన్ 12,ప్రభాతవార్తః

ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు వరదనీరు పోటెత్తడంతో సంగమేశ్వర గర్భాలయం చట్టు కృష్ణా జలాలు చుట్టుముట్టాయి. గురువారం సాయంత్రానికి శ్రీశైలం ప్రాజెక్టు జలాశయం నీటి మట్టం 836.50 అడుగులకు చేరుకోవడంతో సంగమేశ్వరం గర్భాలయం బయట పుష్కరఘాట్‌పై ఉన్న శివ లింగం వరకు నీరు చేరాయి. మరో మూడు అడుగుల మేర నీటిమట్టం పెరిగితే గర్భాలయంలోకి నీరు ప్రవేశిస్తాయి.

యేడాది పాలనలో ఎన్‌డీయే ప్రభుత్వం విఫలం..!

– ఆలూరు ఎమ్మెల్యే బి.విరూపాక్షి

– జెడ్పీటీసీ నిధులతో వాల్మీకి కమిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

దేవనకొండ, జూన్12, ప్రభాతవార్త;

యేడాది పాలనలో ఎన్‌డీయే ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని ఆలూరు ఎమ్మెల్యే బి.విరూపాక్షి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం దేవనకొండలోని బిల్డింగ్ కాలనీలో జెడ్పీటీసీ నిధుల నుంచి మంజూరైన రూ.12 లక్షలతో వాల్మీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలంటూ ఊదరగొట్టిన కూటమి ప్రభుత్వం యేడాది అయినా ఊసే లేదని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శకంగా పాలన కొనసాగించి ప్రతిఒక్కరికీ, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించాడన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఆ విధానం లేదన్నారు. ఎన్డీయే ప్రభుత్వ పాలనపై ప్రజలు విసుగు చెందుతున్నారని, ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏమి సాధించిందని యేడాది పాలన కార్యక్రమాన్ని చేపడుతోందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, జెడ్పీటీసీ కిట్టు, వైసీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, హంపిరెడ్డి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, నిజాలరెడ్డి, నారాయణరెడ్డి, నీలి రాజశేఖర్, నరసింహయ్యస్వామి, కొత్తపేట బాబు, యూసుఫ్‌బాషా, కందనాతి రంగన్న, ఆనంద్, కబీర్, పెద్దోడు, రామాంజనేయులు, రాజు, రంగన్న పాల్గొన్నారు.

పీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

: నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు డి.నజీర్ అహ్మద్

ఎమ్మిగనూరు క్రైం , జూన్ 12 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఖండిస్తూ, యువత-విద్యార్థుల హక్కుల సాధన కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో జూన్ 13న కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫీజు పోరు నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ,రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు డి.నజీర్ అహ్మద్, విద్యార్థి విభాగ అధ్యక్షుడు బాలరాం యాదవ్ గారు వెల్లడించారు. వారు మాట్లాడుతూ "వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో యువత ఆశాపహంగా ముందుకు సాగింది. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి భత్యం వంటి పథకాలతో విద్యార్థులకు భరోసా, ఉద్యోగాల కల్పనకు సమగ్ర కార్యాచరణ అమలులో ఉండేది. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం బాధ్యతారహిత ధోరణితో పూర్వ ప్రభుత్వం చేపట్టిన ప్రజాప్రయోజన కార్యక్రమాలను నిలిపివేసింది," అన్నారు. నిరుద్యోగ భృతి నిలిపివేత, ఫీజు రీయింబర్స్‌మెంట్ జాప్యం, ఉద్యోగ నోటిఫికేషన్ల లేమి, పరీక్షల్లో అవినీతి, పేపర్ల లీకేజీలు ఇవన్నీ యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు."ఇది ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనం. నేటి విద్యార్థులు, యువత తమ హక్కుల కోసం నిలబడాల్సిన అవసరం దట్టంగా ఉంది" అని వారు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సరిగ్గా ఒక సంవత్సరం గడిచినప్పటికీ, విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించకపోవడం, అలాగే "యువగళం" పేరుతో రూ. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, ఉద్యోగాలు ఇచ్చే వరకు నెలకు రూ. 3,000 నిరుద్యోగ భృతి అందిస్తామని ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించడం యువతను తీవ్రంగా నిరాశకు గురిచేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నేడు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిందని, అందుకు అనుగుణంగా ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున యువత పాల్గొంటుందని వారు తెలిపారు. ఇది కేవలం నిరసన మాత్రమే కాదు, యువత భవిష్యత్తు కోసం గళమెత్తే ఉద్యమం. పాత ప్రభుత్వంలో అమలైన పథకాలను తిరిగి ప్రారంభించాలన్న డిమాండ్‌తో నిరసన చేపడుతున్నాం. ప్రతి జిల్లా నుంచి యువత గళమెత్తాలి" అని యువజన నేతలు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు హుస్సేన్, విజయ్, గిడ్డయ్య, నభి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ హయాంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం

– ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

– కూటమి ప్రభుత్వ యేడాది పాలనపై బైకు ర్యాలీ చేపట్టిన నాయకులు

ఆలూరు, జూన్12, ప్రభాతవార్త;

కూటమి ప్రభుత్వ హయాంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యపడుతుందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం కూటమి ప్రభుత్వ యేడాది పాలనపై టీడీపీ ఇన్‌చార్జి ఆధ్వర్యంలో ఆలూరు పట్టణంలో బైకు ర్యాలీ చేపట్టారు. అనంతరం కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి మాట్లాడుతూ వెనకబడిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తారని చెప్పారు. విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటారన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో పింఛన్‌దారులకు సకాలంలో పింఛన్లు అందుతున్నాయని, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయన్నారు. ఈనెల 12వ తేదీ నుంచి తల్లికి వందనం పథకం అమలులోకి రానున్నదని చెప్పారు. ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత ప్రయాణ బస్సు పథకాన్ని ప్రవేశపెడతారన్నారు. మెగా డీయస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షలు సవ్యంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అందరి ప్రజల మన్ననలు పొందుతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వ హయాంలో వేదావతి ప్రాజెక్టు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ అశోక్‌యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు లెజెండ్ శివప్రకాష్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రామనాథ్‌యాదవ్, దేవేంద్ర, శశిలసాహెబ్, గోపాల్, హోళగుంద మైనార్టీ నాయకులు, మోహిన్, మసాల జగన్, బీజేపీ నాయకులు వెంకటరాముడు, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెరుచుకున్న బడి తలుపులు

– పాఠశాలలకు చేరుకున్న విద్యార్థులు

రుద్రవరం, జూన్ 12, ప్రభాతవార్త

మండలపరిధిలోని పాఠశాలలన్నీ గురువారం తెరుచుకున్నాయి. పాఠశాలల సెలవు సమయంలో విద్యార్థులు తమ గ్రామాల్లో ఆనందంతో గడిపారు. కల్మషం లేని వయసులో ఆటపాటలు సందడులతో ఆనందపరవశంలో మునిగి తేలారు. అందరితో కలిసిమెలసి ముచ్చటించుకుని గడిపిన జ్ఞాపకాలతో నెమరువేసుకుని గురువారం ఉదయాన్నే విద్యార్థులు తమ జీవితాలను తీర్చిదిద్దే చదువుల తల్లి కొలువు తీరిన పాఠశాలలకు బయలుదేరారు.

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్

నంద్యాల, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి



నంద్యాల మున్సిపాల్టీ నూతన కమిషనర్‌గా బి.శేషన్న గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమిషనర్ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమశాఖమంత్రి ఎన్ఎండి. ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు..!

: ఏడాది కాలంలోనే మంచి ప్రభుత్వం అనిపించుకున్నాం .. టిడిపి నేత నరవ రమాకాంత్ రెడ్డి

పెద్దకడబూరు జూన్ 12 ప్రభాతవార్త:

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పెద్దకడబూరులో ఆయన నివాసంలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఒకరికొకరు స్వీట్లు పంచుకొని సీఎం చంద్రబాబు నాయుడుకు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సరిగ్గా ఏడాది కాలం పూర్తయిందని ఈ ఏడాది కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు వైసిపి ప్రభుత్వం లో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని నేడు తమ ప్రభుత్వం లో ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా పాలన కొనసాగుతుందన్నారు ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు ప్రజలకు మంచి చేసిన తమ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని త్వరలో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లికార్జున మీసేవ ఆంజనేయులు బొగ్గుల నరసన్న తలారి అంజి జైపాల్ ఇమ్మానియేల్ నాగరాజు మైనర్ ఎంజి నరసన్న ఈరన్న రామాంజనేయులు నరసింహులు నాగేంద్ర అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ముందుకు పోని మురుగు..!

-అధికారులకు పట్టని మెట్టవాసుల మొర

నంద్యాల, జూన్ 12, ప్రభాతవార్త :

మురుగునీరు ముందుకు ప్రవహించని కారణంగా పారిశుద్ధ్యలోపంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. వ్యాధులు విజృంభించి ఎక్కడ అనారోగ్యాలపాలవుతామోనని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. మహానంది మండలంలోని గాజులపల్లె గ్రామపరిధిలోని మెట్టలో ఈ పరిస్థితి నెలకొంది. అసంపూర్తిగా ఉన్న మురుగునీటికాలువలు, మురుగునీటి కాలువలను శుభ్రం చేయకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి కాలువ పరిసరాలు దుర్గంధభరితంగా మారినా మా మొరను పట్టించుకునే వారే లేరని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు కురిసే సమయంలో ఇళ్లలోకి మురికినీరు చేరడంతో సమస్యలు ఎదుర్కొంటున్నామని, దోమల బెడద అధికమైందని వాపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛంధ్ర-స్వచ్ఛ భారత్ అంటున్నారే కాని అధికారులు మాత్రం పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మలేరియా, డెంగూ య, తదితర వ్యాధులు ప్రబలే అవకాశముండటంతో ఎన్నిమార్లు అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత వర్షాకాలంలో మురుగునీరు ముందుకు పారేలా చర్యలు తీసుకుని పారిశుద్ధ్యలోపాన్ని నివారించి ప్రజారోగ్యానికి భద్రత కల్పించాలని గాజులపల్లె మెట్టవాసులు విజ్ఞప్తి